పే. 52. వెల్లివిరిసిన=ప్రవహించిన. తపోనిష్ఠులు=తపస్సునందు నియమముగలవారు. అనుచితము=తగనిది. కట్టెదుట-వ్యు. కను+ఎదుట. అపూర్వపురుషులు=క్రొత్తవారు. పండితజన కమలాకర ప్రభాకరుఁడు=పండితులను తామరకొలనులకు సూర్యునివంటివాఁడు; అనఁగా, పండితులకు సంతసము కలుగఁజేయువాఁడు. అతిధులు=విందునకు వచ్చువారు. సపర్య=పూజ. సందడింపఁగ=అతిశయించఁగా. పాదరజంబు=పదములధూళి. ఆశిస్సులన్=హితముకోరుటలు, అనఁగా, ఆశీర్వాదములు. ఆశస్సు-అచ్చుతప్పు. రత్నకంబళము=గిలాసి. హరిచందనము=శ్రీగంధము. బూది-ప్రకృ. విభూతి. సోపానములు=మెట్లు. ముక్తికాంతము=మోక్షము నెడుకొలయి, దామకము=దండ.

పే. 53. జగద్వంచనము=లోకమును మోసపుచ్చుట. జీవన్ముక్తులు=బ్రతికియుండియే మోక్షమును బొందినవారు. మునిరాజులు=మునులలో శ్రేష్ఠులు. తరంబులవారు=పురుషాంతరములవారు, దయనీయము=దయచూపఁదగినది. పంచాక్షరి-న, మః, శి, వా, య. పునశ్చరణ=మంత్రము తిరిగితిరిగి పఠించుట. గండకత్తెర=ఒకవిధమగుకత్తెర. ప్రసన్నుఁడవు=సంతుష్టుఁడవు. భక్తవశ్యుఁడు=భక్తిగలవారియెడ పుత్రభావమును వహించువాఁడు. చిచ్చుకన్ను=అగ్నినేత్రము. చిలువపేరు=పాముల దండెలు. భూతముల బలగము=పిశాచముల సమూహము. పూపచందురు=లేఁతచంద్రుఁడు. బూదిరేకలు=విభూతి పెండెకట్లు. బుజ్జగించి=లాలనచేసి.

పే. 54 కల్ల=సరే. పసిడిపావుకోళ్లు=బంగారు పావకోళ్ళు. అధిష్టింపుము=ఎక్కుము. అంతర్హితుండయ్యెన్=మఱుఁగుపడినవాఁడయ్యెను. దివ్యసంవత్సరములు=దేవతలయొక్క-మనుష్యుల సంవత్సర మొకటి దేవతల కొకదినము. అట్టి 360 దివ్యదినములు వారికొక వత్సరము. నిర్హేతుక దయామానత్వము=కారణములేని దయ కలిగినది. నిత్యకృత్యములన్=అనుదినమునందుఁ జేయఁదగిన పనులు-దంతధావనాదులు. నందీశ్వరుఁడు-శిలాదునికొడుకు శివునివాహనమయిన వృషభము. ఇతఁడు కోటిసంవత్సరములతపస్సుతోఁ దపముసలిపి శివునిఁగూర్చి యతని యనుగ్రహముచేత, పార్వతికిఁ బుత్రభావమును బొందెను. కుమారస్వామి-పార్వతీ పరమేశ్వరు లేకాంతమునుండ, వారిచేష్టలను జూడఁగోరి యగ్నిదేవుఁడు చిలుకరూపమున కిటికీద్వారములగుండ నంతఃపురముఁ జొచ్చెను, పార్వతి యదిచూచి సిగ్గుచేతఁ వెడలిపోయెను. శివుఁడును వానిఁజూచి కోపించి యప్పుడు పతనమయిన తనరేతస్సును ద్రాఁగుమనెను. అగ్ని దానిధరింపఁజాలక రెల్లులలో విడువ దానినుండి కుమారస్వామి పుట్టెను. అప్పుడ నగ్నిభార్యలయిన ప్రియాలును

ఱ కృత్తికలును వానిఁ బెంచిరఁట. అందుచే వానికి కార్తికేయుఁడని పేరువచ్చెను. దిక్పాలకులు-తూర్పున ఇంద్రుఁడు, నైరృతిమూలను నైరృతి, దక్షిణమున యముఁడు, ఆగ్నేయమూలను అగ్ని, పడమరను వరుణుఁడు, వాయవ్యమూలను వాయువు, ఉత్తరమున కుబేరుఁడు, ఈశాన్యమూలను ఈశ్వరుఁడు భగుఁడు=భవుఁడు=శివుఁడు. భగుఁడు-అవ్యుత్పన్న. భూయిష్ఠమై=అధికమై.

## పదునైదవ ప్రకరణము.



ఆనుపూర్విగన్=అనుక్రమముగా. కొండాడు=పొగడు. వాక్రుచ్చి=చెప్పి. భాగీరథి=భూలోకగంగ-గంగ స్వర్గమున మందాకినియనియు, భూలోకమున భాగీరథియనియు, పాతాళమున భోగవతియనియుఁ బిలువఁబడును.

పు. 66. కౌపీనంబు=గోఁచి, ఆపన్నులకు=ఆపదనొందినవారికి. భగవత్ కైంకర్యము=దేవునిసేవ. అయ్యనద-వ్యు. అ+అనద=అదిక్కు లేనివాఁడు. లేమి-ఉండు ధా. వ్యు. భావార్థకము. జోగి=బిచ్చగాఁడు-ప్ర. యోగి.

పు. 67. అనాథప్రేత సంస్కారము=దిక్కులేని శవమును దహనముచేయుట. అర్యోక్తి-వ్యు. అర్య+ఉక్తి=పెద్దలమాట. ఆశ్రమములు 4- బ్రహ్మచర్యము, గార్హస్థ్యము, వానప్రస్థము, సన్యాసము. వినశ్వరములు=మిక్కిలి నశించునవి. ఆస్తికులు=భగవంతుఁ డున్నాఁడని నమ్మువారు. భగవద్గీత-భారతయుద్ధ ప్రారంభమున అర్జునుఁడు సోదరులు, చుట్టములు మొ॥ వారితోఁ బోరవలసి వచ్చెగదాయని విచారించి మనస్తాపమందున బాణములు క్రిందఁబాఱవైచి సోదరాదులను జంపనొల్లనని కృష్ణునితోఁ జెప్పెను. అప్పుడు వానికి ధైర్యము గలిగించుటకై గీతోపదేశముచేసి యాత్మయొక్క నిత్యత్వమును శరీరము యొక్క యనిత్యత్వమును బోధించెను. అందు ,, శ్లో " నాసతో విద్యతే భావో నాభావో విద్యతే సతః। ఉభయోరపి దృష్టో౽న్తస్త్వనయోస్తత్త్వదర్శిభిః-అనఁగా, అసద్వస్తువయిన దేహమునకు నిత్యత్వము లేదు. సద్వస్తువయిన యాత్మకు అనిత్యత్వము లేదు. ఈ రెంటియొక్క నిర్ణయము తత్త్వజ్ఞానులచే సిద్ధాంతింపఁబడియున్నది మఱియు ,, శ్లో " అన్తవన్త ఇమే దేహా నిత్యస్యోక్తాశ్శరీరిణః। అనాశినో ప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత॥ అనియుఁ జెప్పఁబడియుండెను. ముష్టులుచుట్టు=చెనటిపడు. రాజ్యాంతే నరకం ధ్రువమ్=రాజ్యముతుదను నరకము తప్పక కలుగును.

పే. 58. చేఁజేతని = చేతులార. గ్రుచ్చి = కౌఁగిలించి. నేఁ వేఁల్పు = ప్రాణేశ్వరుఁడు. వ్యహింపి నాదా, రాణి, నేఁడు. తొల్లి యొకనరపాలుఁడు........ప్రాణములు విడిచె- ఇట్టి కథ మహాభారతాది గ్రంథములలో నెచ్చట్లను గానరాదు. రాజరాజ నరేంద్రుఁడను రాజు చిన్నభార్య ప్రేరేపణమువలనఁ దన పెద్దభార్యకుఁ దనవలనఁ గలిగిన పుత్త్రుని సారంగధరునిఁ జంపఁబంపెను. ఆపిల్లవాఁడు నిర్దోషియని తెలిసినపిమ్మటఁ దానాత్మహత్య చేసికొనినట్లు మాత్రము వినము. షేక్స్పియర్ కవి చేసిన "ఒథెల్లో" యను నాటకములో నొకరాజు తనయమాయని భార్యనుజంపి తానాత్మహత్య చేసికొనినట్లున్నది, కాని వానికిద్దఱు భార్యలులేరు. కనుక యీగాథ కల్పితమయి యుండును. లేదా రాజనరేంద్ర సారంగధరులకుఁ జెందినదియై యుండవచ్చును. అనుష్ఠానకాలము = ఆచారము నడుపవలసిన సమయము. వైకల్యము = వికలభావము. ఇతిహాసంబు = నీతిదాయకమై, సమస్త వర్ణనలును గలిగిన పూర్వప్రసిద్ధ రాజపురుషచరిత్ర-ఉ. భారతము. ఉపచారవాక్యములు = గౌరవపు మాటలు. బాహ్య = పైనయున్న. అంతస్తాపము-వ్యు. అంతః + తాపము.

పే. 59. ఏకతంబుగన్ = రహస్యముగా. సాయము = తోడు.

## పసనారవ ప్రకరణము.



హాపజనకస్థానుఁడు-వ్యు. సంతోషమును వృద్ధిచేయువాఁడు. సౌజన్యత = మంచితనము. మనీష = బుద్ధి. సంక్రమించెను. అని = కూడుకొనెనని, ప్రకృతి జనులు = పురజనులు. ప్రమోదభరితముగన్ = మిక్కిలి సంతోషముతో సందడిగా. అచ్చముగన్ = కేవలముగ. సార్థకనామధేయుఁడు = అర్థముతోఁగూడిన పేరుగలవాఁడు. భూతదయ = ప్రాణులయెడ కరుణ. ప్రౌఢిమ = నేర్పు. గొనములు-వికృ. గుణములు. కొరవడియె = లోటువచ్చెను. చదువరులు-వ్యు. చదువు + అరులు = చదువువారు. ఉపనయనము-రూ. ఉపనయము, ఉపనాయము = ఒడుగు. భక్తులు = భక్తిగలవారు. సుగుణలోభులు = మంచిగుణములయందు లోభిత్వముగలవారు. అనఁగా, లోభియైన సొమ్మువ్యయము చేయలేక యితరులసొమ్ము తినవలెనని కోరునట్లే, మంచిగొనములను బోఁగొట్టుకొనక యితరులయందలి మంచిగుణములను సేకరించువారనుట. దుర్జనదూరులు = చెడ్డవారికి దూరముగానుండువారు. కన్నులపండువులు = కండ్లకానందము కలుగఁజేయువారు. అధిరోహించుట = ఎక్కుట. అవరోహించుట. మెలంకువ — నేర్పు. వ్యాగ

గయాకోఁడ - వేఁట-యను వాఁడు. నెలసాఁగిన=మిక్కిలి నేర్పరి. మెకము=నాలుకాళ్ల జంతువు-రూ. మెకము-నా. వా. జింక. ఆరుణ్యము=ఎఱ్ఱఁదనము ప్రత్యాలీఢపాదుఁడై=ముందటికిఁ జాఁచి నిలిచిన కుడిపాదము గలవాఁడై. (ప్రత్యాలీఢము=కలుకాఁడు ఎడమ కాలు ముందటికి చాఁచి నిలుచుట.) గుఱి=లక్ష్యము. చారలమెకము=పులి శార్దూలము=పులి-నా. వా. భారద్వాజపక్షి. ఇగురుమడించిన=రెట్టించిన. మున్మడించిన=మూఁడురెట్లయిన-వ్యు. మూఁడు+మడుఁగు+ఇంచిన.

సీ. 61. దంటలగు=గట్టితనముగలవారగు. దంట-నా. వా. జంట. ఊచఘాయఘటం=చెల్లాచెదరు, అనఁగా వలుదిక్కులకుఁ జెదరిపోవుట. పర్వాఁకంబు=అతిశీఘ్రముగా వాలుటమ్ము=వాఁడిబాణము-వ్యు. వాలు+అమ్ము-రూ. వాలమ్ము, వాలురమ్ము. బరి=పార్శ్వము-ఇక్కడ ‟బయలు" అనునర్థమున నుపయోగింపఁబడినది. బరి-నా. వా. దొంగ, శత్రువు. క్రోలుపులి=తినెడుపులి. దుర్జయబాహుశాలి=జయింపరాని భుజబలముగలవాఁడు. యమపురి-దీనికి సంయమని యనిపేరు. వానికావించిన=వాఁడు చేసిన. ఉగ్గడించె=పొగడెను. సముజ్జ్వల చాకచక్యము=తగిన వెలుఁగుఁగల మెఱుఁగుదనము. చాకచక్యము-చాకచక భావము. మిన్నచెయ్వులు=శ్రేష్ఠమయిన కృత్యములను. జొట్టియులు=కుమారులను. మున్కు-మునుఁగుధా. కృదంతము. రతనాలు-రూ. రతనములు-లుఁ, ల, న పరంబగునపుడు మువర్ణాంత పదములకు, మువర్ణలోపమును తత్పూర్వ స్వరమునకు దీర్ఘమును నగును. కుళ్లాయి=టోపి. దువ్వలువలు=కట్టుబట్టలు వ్యు. దువ+వలువలు. చీనికి=పిలువకి.

సీ. 62. పాదరక్షలు=చెప్పులు. తనపట్టిని=తనకొమారుని, శత్రుమహీపాలురకును=విరోధిరాజులకు. దురపిల్లి=శోకించి. గోష్ఠి=సల్లాపము. చేరఁజేరి=దగ్గఱకుఁ బిలిచి. బుజ్జగింపు=లాలన.

సీ. 63. కూనలు=పిల్లలు. మృగరాజు=సింహము. పాఱి=పూని. అమూల్యంబులు=వెలలేనివి. బహూకరణము=గౌరవము. కడుఁజాలరి=విశ్రాంతిసంతసించి. విరాగి=రాగములేనివాఁడు. ఉత్తాపంబు=పరితాపము. సకల ఉపభోగములను=సర్వ యనుభవములను. జనకచక్రవర్తి-ఇతఁడు రాముని మామ. యాజ్ఞవల్క్యుఁడను ఋషిచే వేదాంతోపదేశముఁబొంది రాజ్యాంగ విషయములయందును పారలౌకిక విషయములందును అప్రమత్తుఁడై రాజ్యము నేలెను. శరీరసన్యాసము=దేహమునకుఁగల చిహ్నముల విడుపు. అనఁగా, జందెము తీసివేయుట, బోడితలతో నుండుట, కాషాయము

పూంచి మోఁ ధరించుట. (సన్యాసము=కామ్యకర్మముల విడుపు) ఆత్మసన్యాసము-కామాదులను విడుచుటయనుట. తరియించుట=(సంసార సముద్రమును) దాఁటుట. పునశ్చరణము=తిరిగి తిరిగి పఠించుట. అక్షరలక్ష్మి=ముక్తిసాధనము. భవరోగంబులను=సంసారమను నిదు వ్యాధులను. సాష్టాంగము=ఎనిమిది యంగములతోఁ గూడినది-ఉరస్సు, మనస్సు, శిరస్సు, వచస్సు, దృష్టి, కరములు, కర్ణములు, పద్భ్యము, ఇవి యెనిమిది యంగములు. మంత్రరాజము=శ్రేష్ఠమయిన మంత్రము.

పే. 64. సిరిరామా కల్గొనుట-సంపదలు వానియందుంటవి వచ్చునప్పుడు తిరస్కారముతో నిరాకరించుట. కుమారద్వయ సమేతుఁడై=ఇద్దరు కొడుకులతోఁ గూడినవాఁడై. పూఁగ్రుచ్చినట్లు=వరుసగా నొకటైనను విడువకుండ.

పదునేడవ ప్రకరణము.

ఒల్లక=ఇష్టపడక. చిట్టడవి-వ్యు. చిట్టి+అడవి=చిన్నయడవి. కాలకంఠుఁడు-నా. శివుఁడు, యముఁడు. ఆపది=కష్టము.

పే. 65. విస్రంభ=నమ్మకముయిన. ఎట్టెదుట-వ్యు. ఎదుట+ఎదుట. దిగంతవిశ్రాంత కీర్తులగు=దిక్కులకొనలవఱకు వ్యాపించినయశస్సులు గలవారగు. మూఁకలు=సేనలు. మందారము, సంతానము-ఇవి కల్పవృక్షములు. కోవిదులు=పండితులు. భావకల్పవృక్షము=విద్వాంసులలో శ్రేష్ఠము. భ్రాతృవాత్సల్యము=సోదరప్రేమ.

పే. 66. మూర్ధాభిషిక్తులు=రాజులు-వ్యు. శిరస్సుమీఁద నభిషేకముగా పొందినవారు. సంచయములు=గుంపులు. మేనత్తికము=తనతోడను, తల్లిదండ్రుల తోఁడఁబుట్టిన వారలతోను సంబంధభావము. తగవులు=పెండ్లికూఁతులకుఁ బెట్టెడుపాకలు. ఏనాళ్ళు-వ్యు. ఏను+నాళ్ళు=వివాహానంతరము నియ్యాంటి లోకరికొకరు పంపెడుపాక. (ఇది యెప్పుడు బహువచనముగానే వాడఁబడుచున్నది.) వేడికోలు=ప్రార్థన. గాజరాలు-అచ్చుతప్పు. "గారాబాలు" అనియుండవలెను. మానికములు=మాణిక్యములు. ప్రాజ్ఞుఁడవు=బాగుగాఁ దెలిసినవాఁడవు. పామరుఁడవు=అజ్ఞుఁడవు. వీనులు-ఇది నిత్యబహువచనము. కోరిమనై=కోరి మనై.

పే 67 అత్యంతంబులు=కీడులు-నానా కాపుల రోగపీడనము=అనారోగముచే

నిది. దీర్ఘ-ఆయుఃప్రమాణము=నిడువయిన యాయుస్సుయొక్క పరిమితి. దివ్యదృష్టి=జ్ఞానపుఁజూపు.

పే. 68. భావికాలగతులు=రాఁగల కాలమందు వచ్చువారు. తత్పరుఁడు=ఆసగలవాఁడు. ప్రియదర్శనుఁడవు=ప్రేమాస్వరూపుండవు. ఉత్తరీయాంచలము=చీరచెఱఁగు. సమాశ్వాసింపన్=ఊరడించుటకు. అద్భుతఆనందములు=ఆశ్చర్యమును గలిగించునవి. ఉత్పన్నములు అయ్యెన్=పుట్టెను. సృష్ట్యాది-వ్యు-సృష్టి+ఆది=జగము సృజింపఁబడినది మొదలు.

పే. 69 ముక్తుఁడై=మోక్షమును బొందినవాఁడై. నిండుప్రాయము=పూర్ణయౌవనము. గంపెఁడు-వ్యు. గంప+ఎఁడు. మనోరథసిద్ధి=కోరిక నెఱవేఱుట. నిమగ్నుఁడై=మునిఁగినవాఁడై. ఉవ్విళులూరు=త్వరపడు. శంకాసంకలితమై=అనుమానముచేఁ గూర్పఁబడినదై. గండ్రగొడ్డలి=పెద్దగొడ్డలి. చిదుపలు=కట్టెలు. జ్వాల=మంట. గుండము=నిప్పులగుంట.

పే. 70. చెక్కు=చెక్కిలి. నట్టడవులు-వ్యు. నడు+అడవులు. దుర్ఘటము=ఘటింపనిది. కెంజడలు-వ్యు. కెంపు+జడలు=ఎఱ్ఱనిజడలు. గట్టెక్కుట=సుఖస్థలమునకు వచ్చుట. అండన్=ఆశ్రయమున. మహేంద్రపీఠము=దేవేంద్రుని సింహాసనము. ప్రాఁజదువులు=వేదము-వ్యు. ప్రాఁత+చదువులు. అయ్యదను-వ్యు. ఆ+అదను=ఆసమయము. పచ్చికాయలు గోయుట మంచిది కాదు.=కార్యములు తొందరపడి చేయుట వలన హానికలుగును.

## పదునెనిమిదవ ప్రకరణము.

పే. 71. అబలాటము=[illegible] (ఇది దేశ్యపదము) అసంఖ్యాకములు అగు=లెక్కింపశక్యము [illegible] కాని=[illegible] [illegible]+కాని ప్రగల్భములు=డంబములు [illegible] [illegible] పదవి=ఉన్నతస్థితి. స్వసంరక్షణము=తన్నుఁ [illegible] గాపాడుకొనుట బొమిడికము=[illegible]. బొమిడికము, బొమిడిక. ఇనుపబొమిడికము-వ్యు. ఇనుము+బొమిడికము ఇచ్చట [illegible] విభక్తి కాంతము. శస్త్రాస్త్రములు [illegible]=ఆయుధములచేత ఛేదింపఁబడరానిదగు. అప్రతిహత

ముగ్గఁగా=తిరిగి కొట్టఁబడకుండ. సంహారక్రీడ=చంపుటయను నాఁట. మొక్కవోక=పదను పోకుంటె. కఱకు=వాఁడియైన తూఁటుమగఁడు=జంజాటముడిగి సల్పబడెడు. సామగానము=సామవేదపుఁబాట. కొలిపిన=కొలుసేర్చిన.

ప. 72. అతిలోకము అగు=ఈలోకమును మించినదగు. అత్రమునతో=అల్లట్టుపాటుతో. తెప్ప=బాగు, కలదేమొకో-వ్యు. కలది+ఏమి+ఒకో-ఇది ఏమ్యాదిసంధి. చిరమిత్త్రుఁడు=చాలకాలమునుండి స్నేహితుఁడు. సంగడికాఁడు=స్నేహితుఁడు-స్త్రీ లింగ సంగడికత్తె. వీనులు-నిత్యబహువచనము. భగవతి=పార్వతి-వాణి, సరస్వతి, గంగ. మహిష అసురమర్దని=మహిషుఁడను రాక్షసుని జంపినది-దేవాసుర యుద్ధమందు దిక్కులందఱుఁ జచ్చిపోఁగా దితి తపముచేసి బ్రహ్మవరమువలన మహిషుఁగనెను. అతఁడు సగము మహిషాకృతి, సగము నరాకృతియును బొందెను. అతఁడు గొప్ప బలవంతుఁడు. క్రూరుఁడై జనులను బాధించుచుండెను. ఎల్ల దేవతల తేజస్సుల యంశమునఁగాని పార్వతి భద్రకాళి రూపమును వహించి యతనిఁజంపెను. ఆవాహనమొనర్చి యుంద్రు. బాసలు=ప్రతిజ్ఞలు.

ప. 73. జాములు-తత్స. యామములు. స్వగృహాభిముఖుఁడు=తన యింటి వైపు మొగముఁ బెట్టినవాఁడు. ఇంద్రజాలము=కనుకట్టువిద్య. అర్ధాయుష్కులు=సగము ఆయుస్సుగలవారు. పెనఁచేసి ముడివేయుట=సంబంధము గలుగఁ జేసికొనుట. పరాయత్తచిత్తుఁడు=ఇతరుల కధీనమైన మనస్సుగలవాఁడు.

## పందొమ్మిదవ ప్రకరణము,



ప. 74. ఏడుగడ=గురువు, తల్లి, తండ్రి, పురుషుఁడు, విద్య, దైవము, దాత అని యేడుతెఱంగుల రక్షణము. హృదయేశ్వరుఁడు-వ్యు. హృదయ+ఈశ్వరుఁడు=భర్త. భుజుఁడై=ఆశ్రయము పొందినవాఁడై. విమనస్కుఁడై=విరుద్ధబుద్ధిగలవాఁడై. వియోగము=ఎడఁబాటు. ప్రణయకలహము=వలపుటలుక (పెంపుటలుకఁ గలిగెడు కల్ల కోపము.) తావి=పరిమళము. దుష్పలికము=దుఃఖము అతి=ఎముకము. (...=ఓస) చింతాజ్వరము=దుఃఖమువలనిజ్వరము. ఉత్తమలక్షణము=మంచి మనుష్యులయొక్క

పే. 75. గుణరత్నాకరుఁడు=మంచి గొనములకు ఆకరమయినవాఁడు. సముద్రము వోలె-సముద్రములో రత్నములుండును. ఈరాజునందు గుణములను రత్నములుగలవనుట. గంభీరుఁడు=లోఁతుగుండెగలవాఁడు. రాజహంసము=రాజులలో శ్రేష్ఠుఁడు-నాఁడా ఎఱ్ఱని ముక్కు కాళ్ళుగల యంచ. అపవేళ=కూడని సమయము-ఇది మిశ్రసమాసము. ఇట్టివి ప్రయోగార్హములు కావు. అఘము=ఆపద. జీవితేశ్వరుని=మగని. అపూర్వ=క్రొత్తదయిన. నాపడుచున్న=నేను పొందుచున్న. పరఆయత్తము=ఇతరుల కధీనము. వీడుకొలుపక=సెలవిచ్చి పంపక. ఏంకికిన్=ఎవరికి-రూ. ఏవారికి, ఎవ్వరికి, ఎవ్వారికి. సన్మానిత=గౌరవింపఁబడినది.

పే. 76 బకధ్యానము=కొంగవలె ధ్యానించుట, అనఁగా కల్లజపము. విత్తము=ధనము. సంకల్పసిద్ధుఁడు=ఎన్నుకొనిన మనస్సుకలవాఁడు, అనఁగా, ఎన్నికను నెఱవేర్చుకొనినవాఁడు. సాధ్వి=పతివ్రత. ఉద్యమము=ప్రయత్నము. పాటింపనైరి=ఆదరించకుండిరి. సదనము=గృహము. సముక్షమునన్=ఎదుట-విరు. పరోక్షమున. వేగులవాండ్రు=రహస్యముగా వార్తలను గొనితెచ్చువారు. విదితము=స్పష్టము.

## ఇరువదియవ ప్రకరణము.

పే. 77 అవధింపనలయము=నిందలేని. దండనార్హులు=శిక్షకుఁదగినవారు. బ్రహ్మణ్యులు=బ్రాహ్మణహితులు అనుసాములు-ఇది గ్రామ్యము. (అనా=అదిమొదలుకొటు, అగ్రాహ్యము. 'పాను' అనునది "పానుపు" అనుదానియొక్క చిన్నరూపము. పానుపు=మంచము. లో. పఱచ.) మూఢజనపాలితము=తెలివితక్కువవారిచే నిండినది. కావిగుడ్డలు=కాషాయవస్త్రములు.

పే. 78. అసంగతము=పొసఁగనిపొందుట. శ్రోత్రియములు=మేలైన గోడవాఁడు. ఉడుసపలయున్. పోఁగొట్టుకొని. ఉసుపక=ఉసుగున్న. పేరణాలుము స్వార్థపరము. మూర్ఖులు=మావంటివారు. ప్రమాదోధీమతామపి=బుద్ధిమంతులకును పొరపాటులు వచ్చును. లోకోక్తి=సామెత-వ్యు. లోక+ఉక్తి=జనులమాట. మనవులు-వి. వి. మనవి. ఖండించు=విఱుచు. వినశ్వరము=మిక్కిలి నశించునది. యుగములు నాలుగు-కృత, త్రేత, ద్వాపర, కలియుగములు. వసుంధర=భూమి-వ్యు. ధనమును ధరించునది. అణువు=మిక్కిలి చిన్నవస్తువు. చర్మభస్త్రి=చర్మమునైన కొలిమితిత్తి.

కలకాలము=బ్రతికి యున్నంతకాలము. భోగపరాఙ్ముఖుఁడను=సౌఖ్యములందుఁ బెడమొగము పెట్టినవాఁడను. సేవ్యుఁడను=సేవచేయఁ దగినవాఁడను. ఉత్తరవాదులు=జవాబుదారులు. తేజస్వులు-వ్యు. తేజ+జవ్వనులు=ప్రౌఢ యౌవనముగలవారు. వంగసంబునన్=వంశమున. ముక్తికాంత=మోక్షమనెడు స్త్రీ.

టీ. 79. ప్రణవపీఠములు=ఓంకారమనెడు పీటలు. ఉపనిషద్వీథులన్=వేదమార్గములందు, పరమపదము=వైకుంఠము. అధమగతి=నీచమయిన స్థితి. అగచాట్లు=కడుమ-వ్యు. అగ్గము+చాటులు-ఇది నిత్యము బహువచన రూపముగానే వాడఁబడును. ప్రవాదము=కారణములేకయే కలిగి లోకమునందంతట వ్యాపించినమాట. గగనంబు=ఆకాశము. మందగింపలేక=తగ్గలేక. పాదరేణువులన్=పదములధూళిని. యతిరాజు=సన్యాసులలో శ్రేష్ఠుఁడు.

టీ. 80. ప్రశాంతుఁడు=మిక్కిలి శాంతిపొందినవాఁడు. భక్తితాత్పర్యంబులు=భక్తిగల యభిప్రాయములు. ఉదంతము=వార్త. సంధ్యాకృత్యములన్=సంజవేళ చేయవలసిన పనులను. భీష్మునిచరితంబు-భీష్ముఁడు హస్తినాపురరాజైన శంతనునకును గంగాదేవికిఁ బుట్టినకొడుకు. గంగ శంతనుని విడిచిపోయినతరువాత, శంతనుఁడు సత్యవతియను పల్లెవానికన్నకూఁతును మోహించి యామెను బెండ్లియాడఁగోరెను. ఆమెతన వివాహవిషయములోఁ దనతండ్రి యనుమతియే ముఖ్యమనిచెప్పెను. శంతనుఁడామెతండ్రియైన పల్లెవాని నడుగఁగా నతఁడు తనకూతురికిఁబుట్టిన సంతానమునకు రాజ్యమిచ్చిన వివాహమునకు సమ్మతించెదనని చెప్పెను. శంతనుఁడేమియుఁ జెప్పలేక యింటికిఁ జనెను. భీష్ముఁడదివిని పల్లెరాజుకొద్దకువెళ్ళి తాను రాజ్యమును బరిత్యజింతుననియు, సత్యవతినిఁ దనతండ్రికివ్వవలయుననియు వేఁడెను. అంత పల్లెరాజు "సరే. నీవు రాజ్యమును విడిచితివి. కాని నాకుఁదు కొడుకుల సంతానమునకు రాజ్యమురాక నీకొడుకులుకేవచ్చును. ఆయద్దుకూడఁ దీర్చితేని నీతండ్రి నాకూఁతుని వివాహమాడవచ్చు" ననెను. అప్పుడు భీష్ముఁడు తానురాజ్యముతో వివాహమాడుటనుగూడ విడిచితినని ఘంటాపథముగాఁ జెప్పెను. దేవతలుపుష్పవర్షముంగురియించిరి. తండ్రి వానిపితృభక్తికి మెచ్చి వానికి స్వచ్ఛంద మరణము కలుగునట్లు వరమొసఁగెను. దేవాపిచరిత్రము- ఇతఁడు ప్రతీపుఁడను రాజుయొక్క పెద్దకొడుకు. ఇతనితమ్ముఁడు భీష్మునితండ్రియగు శంతనుఁడు. ఇతఁడు చిన్నతనమందే వైరాగ్యముకలిగి బ్రాహ్మణుల యనుమతిమీఁద రాజ్యమును బెద్దతమ్ముఁడయిన శంతనునకప్పఁజెప్పి, తానడవికిఁ బోయి తపమాచరించుకొనెను. ఇతని రెండవతమ్ముఁడు బాహ్లీకుఁడు.

ఉభయలోక తారకములు=ఇహపరలోకములను దాఁటించునవి. కోడెత్రాఁచు=యౌవనమందున్న సర్పము. కెరలి=ఆగ్రహించి.

సీ. 81. కోటానఁగోటులు-వ్యు. కోటులు+కోటులు=లెక్కలేనివి. రూకలు=చిన్నమెత్తు వెండి బంగారుల నాణెములు. పోకడ-పోవు ధా. కృదంతము. నీతేఁ దన్నిపట్టి=నీకంటె మిక్కిలి యధికులయినట్టి. శాపము=తిట్టు. చాపము=బాణము. రాము-వచ్చు ధా. వ్యతిరేకార్థక ఉత్తమపురుష బహువచనము. ప్రసన్నులై=సంతుష్టిగలవారై, లేక, నిర్మలులై.

## ఇరువది యొకటవ ప్రకరణము.

తూలనాడి=నిందించి. పొగరుంబోకడలు=గర్వపువడతలు.

సీ. 82. యూఁడునో=కలుగునో. వగపుఁ జడిపి=విచారముమాన్పి. గూడారము=దేరా. తేపకడ=పాత్రికాలము-రూ. తేపాడి. ప్రతినిధులు=మాఱుగా వచ్చినవారు.

సీ. 83. చండశాసనుఁడు=తీక్ష్ణములైన శాసనములు చేయువాఁడు. కళవళము=తొట్రుపాటు. వికలచిత్తము=వికలినమనస్సు. సంగ్రహముగ=సంక్షిప్తముగ.

సీ. 84. లాయములు=గుఱ్ఱముల పాలలు. కతంబున=కారణముచేత. దండువిడియుదురు=సేనను బంపెదరు. నెత్తుటికూఁడు=ఒకరినిఁజంపి యాఫలము ననుభవించుట; పాడి=న్యాయము. (పాఁడి=క్షీరసమృద్ధి.) వైరాగ్య ప్రతిపాదకములై=విరాగితనమును దెలుపునవై. ప్రభుశాసనము=రాజాజ్ఞ.

సీ. 85. పెత్తనము-వ్యు. పెద్ద+తనము=అధికారము. రాజదర్శన లాలసుఁడు=రాజునిఁ జూడవలెనని మిక్కిలి కోరికగలవాఁడు. సందేశాధ్వములు=వాతలఁ జెప్పిసంగతులు. ఇరుపద్దతులు-ఇది మిశ్రమ సమాసము. గిడపవంతు-నిందార్థమునందుగిలగు.



## ఇరువదిరెండవ ప్రకరణము.



శ్లో. 86. తరణోపాయము=సమయమునకుఁ దగినయుక్తి. విన్నఁదనము=వైవర్ణ్యమునొందుట. గాసి=శ్రమపొంది. ఊర్ములు=అలలు. కాల్యకరణీయము=సకాలమునందుఁ జేయఁదగినది. స్నాతుఁడై=స్నానముచేసినవాఁడై. పరమనిష్ఠాగరిష్ఠుఁడు=శ్రేష్ఠమయిన నియమముచే మిక్కిలి గొప్పవాఁడై.

శ్లో. 87. అరవిందము=తామర-చంద్రునిఁ జూచిన తామరముకుళించుకొనును. క్షణహృష్టయుఁడై=సుఖముపొందిన మనస్సుగలవాఁడు. విన్నఁబోయి=చిన్నఁబుచ్చుకొని-అఖండసత్ చిత్ ఆనందప్రాప్తిః అస్తు=పూర్ణమయిన సద్వస్తువును జ్ఞానమును ఆనందము కలుగుఁగాక. ఒండు=ఒకదానిని. పరమసుహృత్ అధ్యక్ష పతి=కుబేరుఁడు శ్రేష్ఠమయిన స్నేహితుఁడు-కుబేరుఁడు ఉత్తరదిక్కునకు రాజు. అద్రికాశ్రితస్థాయుండును శివుఁడు హిందూదేశమునకు ఉత్తరమున నున్న హిమాలయములందలి కైలాసములోఁ గాపురము. కనుక వారిరువురకు నైయ్యము గలిగియుండుట సహజమే. రత్నాకరనిధి=మణులకు స్థానమయిన సముద్రము. నిషంగము=అమ్ములపొది, అనఁగా, బాణములుంచుకొనుటకుంచి ధనుః=విల్లు. అమరభూభృత్=దేవతలకొండ, అనఁగా, మేరువు. అపి=అయినప్పటికి, అజస్రం=ఎల్లప్పుడు, జనానామ్=జనులకు. వైరాగ్యమ్=వైరాగ్యమును. ప్రథయితుమ్=కలుగఁజేయుటకొఱకే. యః=ఎవఁడు. భిక్షుః అభూత్ అపి=భిక్షుఁడైయున్నాఁడో. సః=వాఁడు. పరమపురుషః=సర్వశ్రేష్ఠమయిన పురుషుఁడు. పురహా=త్రిపురాసురులను జంపినశివుఁడు. భువనమ్=లోకమును. పాతు=రక్షించుఁగాక. పురహర-తారకాసురుని కొడుకులు కమలాక్షుఁడు, విద్యున్మాలి, తారకాక్షుఁడు అనువారు గొప్పతపస్సుచేసి శివునిదయవలన ఇనుముతోను, బంగారుతోను, వెండితోను చేయఁబడిన మూఁడు కదలికగల పట్టణములను బొంది లోకములను బాధచేయుచుండిరి. అప్పుడు విష్ణువొక పాషండుని యవతారమెత్తి నారదునిఁ దనకు శిష్యునిఁగాఁ జేసికొని యీ త్రిపురాసురులకును వీరి కాఁపురులకును శివునియందలి భక్తి తొలఁగుటకుఁ దగినవిషయములు బోధించెను. అంత వీరును వీరికాఁపురులును శివద్వేషులయిరి. అందులకు శివుఁడు కోపించి వీరితో యుద్ధముచేసి వీరినిఁ జంపెను. అందుచేతనే శివునకు 'పురహరుఁ' డను బిరుదువచ్చెను. మహా + ఈశ్వరుఁడు=గొప్పప్రభువు. మహీ + ఈశ్వరుఁడు=భూమికిరాజు.

పే. 33. మహైశ్వర్యములు-శివునకు అణిమాది అష్టైశ్వర్యములు గలవు. హిమ చంద్రునకు ధవళవస్తు వాహనాదులు కలవు. కుమారసమేతుఁడు=కుమారస్వామితోఁ గూడుకొనినవాఁడు (శివపరముయినప్పుడు,) లేక, పుత్రులతోఁ గూడుకొనినవాఁడు (రాజపరముయినప్పుడు.) ధవళమూర్తి=తెల్లనియాకారము. ధవళకీర్తి=స్వచ్ఛమయిన యశస్సు. మహాదుర్గ అభిరాముఁడు=దుర్గయను నామాంతరముగల పార్వతిచేత మనోహరుఁడు. లేక, గొప్పకోటచేఁ బ్రకాశించువాఁడు. అపారము=పారములేనిది. కాంక్ష=కోరిక. భవరోగ చికిత్సకుఁడు=సంసారమనెడు రోగమునకు వైద్యుఁడు. అభవుని=భగవంతుని-పుట్టుక లేనివాని. పంచకము=అయిదు-నానా. యుద్ధభూమి. పాకము=శైలి-పాకములుమూఁడు-(1) ద్రాక్షాపాకము-ఇందుఁగవిత్వము ద్రాక్షరసము వలె నతిమధురముగ నుండవలెను, అర్థకాఠిన్య ముండరాదు. ద్రాక్షపండు నోటిలో వేసికొనిన పండ్లులేనివాఁడు సయితమెట్లు తినవచ్చునో, యట్లే యెట్టివానికిని నర్థము తెలియునట్టిదై యుండవలెను. (2) నారికేళపాకము-ఇందుఁగవిత్వము కఠినముగా నుండవలెను. కొబ్బరికాయ నామట్టున దినుటకెట్లువలనుపడదో యట్లే యిదియును గొంచెము కష్టపడి కొబ్బరిపెంకును బ్రద్దలుచేసినట్లు సమాసములు విడఁదీసికొని యర్థముచేసికొనుటకుఁ దగినదిగా నుండవలెను. (3) కదళీపాకము-ఇందుఁ గవిత్వము అరఁటిపండు వలె మనోహరముగా నుండవలెను. అర్థము నారికేళ పాకమునందుఁబలె గాంభీర్యము గాక, ద్రాక్షాపాకమునందంబలె తేలిక గాక, కొంచెము సేపు మాత్రమాలోచించిన తెలియునట్లుండవలెను. అరఁటిపండును దినుటకు మనము తొక్కమాత్రమే తీయవలెను. అట్లే యించుకగొంచెపాటి యాలోచనమాత్రమే యర్థము తెలియుటకుఁ గావలెను. భావము=ఉద్దేశము-అవి తొమ్మిది. రతి, హాసము, శోకము, క్రోధము, ఉత్సాహము, భయము, జుగుప్స, విస్మయము, శమముఅని. సుబోధక=తేలికగాఁ దెలియునది. సాక్షాత్కరించె=కన్నులకగపడుటఁ గనఁబడె. అనుదినము=ప్రతిదినము. అగ్గు=మేలు-విరు. ఎగ్గు. శ్లో॥ (1) యస్య=ఎవనికి, గజేంద్రకృత్తిః=గజాసురునితోలు, కమనీయశాటీ=అందమయిన దుప్పటియో, కపాలమాలా=పుర్రెలదండలు. ఘన=గొప్పవయిన. హారవల్లీ=దండలను తీఁగెలో, స్మశానభూమిః=వల్లకాఁడు. వసతిః చ=ఇల్లును (గానుండెనో) తం దేవదేవమ్=అట్టి దేవతలయు దేవుని. అనఁగా, ఆశివుని, అహమ్=నేను. సతతము=ఎల్లప్పుడు. భజే=భజించుచున్నాను. గజేంద్ర.....శాటీ-శివుఁడు తారకయుద్ధమున గజాఁసుర రక్కసునిఁజంపెను. అతఁడు ప్రాణము విడుచునప్పుడు తనచర్మమును దుప్పటిగా శివుని ధరింపఁగోరెను. అందుచే శివుఁడట్లు చేసెను. (2) మహాంతిక

శార్ఙ్గిసఖమ్=మురాసురునిఁ జంపిన విష్ణుని శార్ఙ్గిస్నేహితుని. పురాంతకమ్=త్రిపురాసురుల నంతమొందించినవానిని. స్మరాంతకమ్=మన్మథునిఁ జంపినవానిని. పావనం=పవిత్రమయినవానిని. అంతకాంతకం=యమునిఁ జంపినవానిని. అనఁగా, మృత్యువును జయించినవానిని. గజాంతకమ్=గజాసురునిఁ జంపినవానిని. దుష్టదితిప్రజ అంతకం=దుర్మార్గులయిన రాక్షసులను జంపువాని. అఘఅంతకమ్=పాపము లేకుండఁ జేసినవాని. దక్షముఖఅంతకమ్=దక్షప్రజాపతియొక్క యజ్ఞమును ధ్వంసముచేసినవాని. భజే=సేవించుచున్నాను. స్మరాంతకం-శివుఁడు ఘోరతపస్సుచేయుచు యోగసమాధిలో నుండఁగా, దేవేంద్రాదులు మన్మథుని వానిమనసు కలఁతఁబెట్టుటకుఁబంపిరి. మన్మథుఁడు శివునిపై బాణములు వేయఁగా నతఁడు కోపించి వానివంక మూఁడవ కన్నుతోఁ జూచి బూడిదగాఁ జేసెను. శివుఁడింద్రియముల జయించినాఁడని చెప్పుటకీకథ కల్పింపఁబడియుండును. (3) చతుర్వేదఘోటం=నాలుగు వేదములను గుఱ్ఱములుగాఁ గలవానిని. శరత్ చంద్రజూటం=శరదృతువునందలి చంద్రుని జడముడియందుఁ గలవాని. త్రిలోకవకపాలం=మూఁడులోకములను ముఖ్యముగా నేలుబడిగలవాని. దిశాచక్రచేలం=దిక్కులే బట్టగాఁగలవాని. అనఁగా, దిగంబరుని. జ్వలత్ ఫాలనేత్రం=మండుచున్న నుదుటికన్ను గలవాని. జగత్ వ్యాప్యగాత్రం=ప్రపంచమంతటను వ్యాపించిన శరీరముగలవాని. సురఅరాతి భంగమ్=దేవతలకు విరోధులయిన రాక్షసులను భంగపుచ్చువాని. శుభఅంగమ్=మంగళమయిన శరీరముగలవాని. అహం=నేను. భజే=భజించుచున్నాను. చతుర్వేదఘోటం-త్రిపురసంహార సమయమందు శివుఁడు భూమిరథముగాను సూర్యచంద్రులు రథచక్రములుగను, వేదములు గుఱ్ఱములుగను, బ్రహ్మ సారథిగను, మేరువు విల్లుగను, విష్ణువు బాణముగను, ఆదిశేషుఁడు వింటితాఁడుగను గలిగియుండెను.

పే 89. (4) త్రివేదసారం=మూఁడువేదములయొక్క సారముగలవాని. త్రిజగత్ ప్రవర్తకం=మూఁడులోకములందుఁ జరించువాని. త్రిమార్గగా మండితమూర్ధమండలం=గంగానదిచేత నలంకరింపఁబడిన శిరస్సను ప్రదేశముగలవాని, త్రిశూలపాణిం=త్రిశూలమను నాయుధము చేతియందుఁగలవాని. త్రిదివ ఇంద్రవందితం=స్వర్గలోకమునకు రాజయిన దేవేంద్రునిచేత నమస్కరింపఁబడువాని. త్రిలోచనం=మూఁడు కన్నులుగలవాని. తం=అటువంటి. త్రిగుణాత్మకం=సత్వము, రజస్సు, తమస్సు అను మూఁడుగుణములయొక్క స్వభావముగలవాని. భజే=సేవించుచున్నాను. త్రివేదములు=ఋక్, యజుర్, సామములు. త్రిమార్గగ-వ్యు. మూఁడుదారులను బోవునది-గంగానది స్వర్గలోకమునందు మందాకిని యను పేరుతోను, భూలోకమునందు భాగీరథి యను పేరుతోను, పాతాళలో

కనుకుండ భోగవతి యను పేరుతోఁ బ్రవహించుచున్నదఁట. (8) రజితభూధరకూట నివాసినం=వెండికొండ కొమ్మునందు నివసించువాని. కనకభూమిధర ఇంద్రధనుఃధరం=మేలయిన బంగారు కొండయగు మేరువును విల్లుగా దాల్చినవాని. నిరుపమ అణిమ భూతి విరాజితం=సాటిలేని యష్టైశ్వర్యములచేత మిక్కిలి ప్రకాశించువాని. నిరతమహం=ఎల్లప్పుడును నేను. భిక్షుః=శివుఁడు. ఉపాస్మహే=ఉపాసనచేయుచున్నాను. మహా ఆనందభరితుఁడు=గొప్ప సంతోషముతో నిండినవాఁడు. గురువు నుద్దేశించి=గురువువంకఁ దిరిగి. మనస్తాప శమనంబులు=మనస్సులోని తాపమును శాంతిపరచునవి మార్దవంబు=మృదుత్వము. అల్లిక జిగిబిగి=(మాటల) కూర్పుయొక్క యందమును గట్టుపాటు. ఆహ్వానంబుఁ జేసిన=పిలిచిన. మధురగంభీర భాషణములు=ఇంపయిన, గాంభీర్యమయిన మాటలు. మురియుచుఁ=తిరుగను, లేక, గర్వించుచు. పరమేశ్వర అయత్తముఁ జేసి=దేవునికి లోఁబడినదిగాఁ జేసి. నిస్స్పృహుఁడవై=ఆశలేనివాఁడవై. సావధానతమెయి=అవకాశముతో. సాయుజ్యమోక్షము=సహయోగముగల ముక్తి. ప్రమథగణములు-శివుని సేవకులు. ముముక్షులలోఁ=సర్వమును విడుచుటకుఁ గోరిక గలవారిలో. పరమ గోప్యముఁగ=మిక్కిలి రహస్యముగ.

పే. 90. అలుసుడు=చప్పుడు. ఖడ్గపాణివై=చేతియందుఁ గత్తిగలవాఁడై ముచ్చెమటలు-వ్యు. మూఁడు+చెమటలు. నిబంధనము=ఏర్పాటు. కైవల్యము=మోక్షము. కరతలఅమలకము=అరచేతిలోని యుసిరికవంటిది, అనఁగా, మిక్కిలి సమీపమయినది. ఇందుశేఖరుఁడు-వ్యు. చంద్రుని శిఖయందుఁ గలవాఁడు. పాలేరుతనము=పాలికిదున్ను రయితుయొక్కపని.

## ఇరువదిమూఁడవ ప్రకరణము.

మతఆవేశపరవశుఁడు=మతముపూనుటచే మైమఱచినవాఁడు. హేతువివాదముచేసి=కారణమరసి. తార్కాణము=ఉదాహరణము. నాఁటఁగొలె=నాఁటనుండి. హంసతూలికాతల్పము=అంచయీఁకెలతోఁ జేయఁబడినపాన్పు. భుజాదండము=కఱ్ఱవంటి భుజము.

పే. 91. నిరాహారుఁడై=తిండిలేనివాఁడై. జాగరము=నిద్రలేకపోవుట. ఉపవసించుట=పస్తుండుట. కాత్యాయని=పార్వతి. మహాలయము=గొప్పగుడి. పుష్పైదు.

శ్లో. పక్షి+ఏకః. ప్రభాతము=ప్రాతఃకాలము. నిర్నిమిత్తముగన్=కారణము లే కుండ. జోగి=బిచ్చగాఁడు. పంపున్=ఆజ్ఞచేత పంపు-పంపుడా. కృదంతము. తల్లి-సవ తితల్లియని యుండుటచేత తల్లి పంపున ..........శ్రీరాముని-దశరథుని రెండవభా ర్య కైక తనభర్తకు శంబరుఁడను రాక్షసునితోఁ గలిగిన యుద్ధమందు రెండుసారులు గండములు తప్పించి కాపాడినది. మగఁడంతట సంతోషించి రెండువరములు వేఁడు కొమ్మనెను. కాని యామె వానిఁదాను గోరినప్పు డిమ్మనెను. రాజు తన పెద్దకొడుక యిన రామునకుఁ బట్టాభిషేకము చేయఁబోవుచుండఁగా కైక మంథరయనుదాసి దు ర్బోధచేత రామునడవికిఁ బంపవలెననియుఁ దన కుమారుఁడయిన భరతునకుఁ బట్టముగ ట్టవలెననియుఁ గోరెను. అప్పుడు రాముడు తండ్రికి సత్యమునిలుచునని తనతల్లికోరిక ప్రకారము తక్షణము రాజ్యమువిడిచి నారచీరలుగట్టి యడవికిఁబోయెను.

పే. 92. విరాటుని........ధర్మరాజు-పాండవులు పండ్రెండు సంవత్సరము లర ణ్యవాసము ముగించినతరువాత ప్రతిజ్ఞప్రకారము యేఁడాది అజ్ఞాతవాసము చేయవ లెను. అజ్ఞాతవాసమనగా నితరులకుఁ దెలియకుండ మారువేషములతో నివసించుట. ఇట్లుచేయుటకుఁ బాండవులకు ధర్మదేవత సాయముచేసెను. అతని సాయముగలిగి ధర్మరాజు కంకభట్టు అను పేరుతో నొకబ్రాహ్మణ స్వరూపమును దాల్చి మత్స్యదేశ ప్రభువగు రాజైన విరాటుని కొలువులో నితనిఁ బ్రసిద్ధచేయుటకును జూదమాడుటకును గుది రెను. ఇతఁడు యాసమయమున రాజవేషముతీసివేసి బ్రాహ్మణవేషము ధరించెను. మందస్వరము=మెల్లని కంఠధ్వని. పిల్లలకుఁగానే పండుఁగాదు=ఒకచిన్న నిదర్శన ము కనఁబడఁగానే కార్యము ముగిసినది యనరాఁగూడదు. కార్యాంతరములు=ఇతర పనులు. లాలించి=బుజ్జగించి. భంగులన్=రీతులను. వ్రతసమాప్తి=నోముయొక్క ము గింపు. తగ్నిమయ=అసంగతిమీఁగూర్చి.

## ఇరువది నాలుగవ ప్రకరణము.

నియతుఁడై=నియమము గలవాఁడై. ఏకాంతంబ=ఒంటరిగా.

పే. 93. కష్టదినము=అసాధ్యప్రదినము. ఈశ్వరసేవ నాసక్తుఁడను=భగవంతునికి దాస్యముచేయుటయందుఁ గోరిక గలవాఁడనై. నిశ్చింత=నిర్మలబుద్ధి. వ్యాఘ్రముఅను అ పీనుఁడై=పులితోఁ బోరాడఁ గూర్చున్నవాఁడై. జప-నానా, తపస్సు, మంత్రతంత్రము

నిరర్థకములు=ఉపయోగములేని. పరమనిష్ఠుఁడై=గొప్పనియమము గలవాఁడై. శ్రవణగోచరమయ్యె=చెవులకు వినఁబడెను, గాటము-తత్స. గాఢము.

శ్లో. 94. చిమ్మిలిగొట్టము-అచ్చతెన్గు. చిమ్మనగొట్టము=నీళ్లు చిమ్మెడు గొట్టము. వసంతము=పసుపును సున్నమును గలిపిన యెఱ్ఱనీళ్ళు. నానా. ఒకబురుదు. నాళము=గొట్టము. క్రొన్నెత్తురు-వ్యు. క్రొత్త+నెత్తురు. దారుణకృత్యము=ఘోరమయినపని.

ఇరువది యైదవ ప్రకరణము.



నిద్రాసక్త=నిద్దురయందుఁ దగిలినది. బాష్పకలితంబులు=కన్నీటిచేతఁ గూడినవి. డగ్గుత్తిక=వగచుచున్న కంఠస్వరము వ్యు. డగ్గు+గుత్తిక. తీరమిన్=తీరకపోవుటచేత-తీరు ధా. వ్యు. భావార్థకము. సందిటన్-సందిలి యొక్క సప్తమీ విభక్తి ఏకవచనరూపము.

శ్లో. 95. దుస్స్వప్నములు=చెడుకలలు. నలుకెలంకులు=నాలుగుప్రక్కలు. మైకము=మత్తు. వాలకము=వేషము-నానా. మోసము (సంస్కృతమయినపుడు) ఉంగరము. అనర్థము=కీడు. మూఁడఁదలఁచిన=కలుగనున్న. స్వప్నవేదులు=కలలనుగూర్చి యెఱిఁగినవారు. ఉపద్రవము=గొప్పకష్టము. ఉత్తపాటు-ఉత్తలపడు ధా. కృదంతము. గద్గద=గాఁడుమిన్న నాయన్నయు-అన్నయనునది ప్రేమను గనఁబరచు సంబోధనముగాను వాడఁబడును. దౌర్బల్యము=బలము లేకపోవుట.

శ్లో. 96. అనురూపములు=అనుసరించిన రూపముగలవి, తగినవి. కలకండంబులు=పటికపంచదార ముక్కలు. బొంది=శరీరము. రాజ్యలక్ష్మి=రాష్ట్రమనెడు లక్ష్మీదేవి. పితృసాదృశుఁడు=తండ్రితో సమానుఁడు. నాకన్న=నేనుగనినట్టి. కన్న, ఉన్న-కను, ఉండు ధా. భూతార్థక విశేషణములు. నెఱపుతెఱఁగు=భయముయొక్కరీతి. కతిపయపరివారకులన్=కొంతమంది పరిజనులను. కీడునుశంకించి=హానినిఁగూర్చి భయపడి శుభమును శంకించి=మేలునుగూర్చి సందేహపడి. అరెకులు=తిలారులు, అనఁగా, రాత్రులయందు దొంగతనము జరుగకుండఁ గావలికాచు దొరతనపుబంటులు. ఎలుఁగువెత్తి=కంఠధ్వని హెచ్చించి. ఎలుఁగు-నానా. ఎలుఁగుగొడ్డు. బంటనిద్దుర=ఒడలెఱుఁగని గాఢనిద్ర. ఉత్కృష్టమయిన=మేలైన, గొప్పదైన. వేగిరపడి-వ్యు. వేగిరము+పడి.

పే. 97. కతము=కారణము. ఆయుధహస్తులు=శస్త్రములు చేతులయందుఁ గలవారు. కొలఁది=స్త్రీ. అన=అజ్ఞ. మాలిక=వరుసైన. రాజించిన-వచ్చు-ధా. జర్ఝర భూతార్థక విశేషణము. భయశంక ఆకులితములు=భయముచేతను సందేహముచేతను చెదరినవి.

పే. 98. పట్టపగలు-వ్యు. పగలు+పగలు, పేదపడంతులు=బీదస్త్రీలు. పానీయజలంబులు=త్రాఁగఁదగినవీళ్ళు, అనఁగా, మంచినీళ్ళు. విటజనంబులు=పోకిరీలు. కూరుకొనిపోవు=దిగుకొనిపోయెదు. అవీటన్=అపట్టణమున. పాంథులు=బాటసారులు. హృదయదారుణ వృత్తాంతము=మనస్సునకు భయంకరమయినకథ. మృగములు=పశువులు, లేక, గుడ్లగూబలు. దౌర్జన్యము=చెడ్డతనము. అంతరింపఁగ=కడవఁగా, పోఁగా

## ఇరువది యాఱవ ప్రకరణము.

చాంచల్యము-చంచలభావము. కాగడా=చేతిదివ్వటీ-ఇది దేశ్యపదము. సడలక=జారఁగా.

పే. 99. అలముకొనిన=క్రమ్ముకొన్న. శిరోహీనమై=తలలేనిదై. బారెడు-వ్యు. బార+ఎఁడు. మ్రానుపడిరి=స్తంభించె-ఆశ్చర్యముచేతఁ గదలలేకుండిరి. వెంగలి=జడుఁడు-అనఁగా, మనస్సుయొక్కయు అంగముయొక్కయు చేష్టలుడిగినవాఁడు. మేఁకవన్నెపులి=పైకి మేఁకయంతటి యమాయకుఁడుగాను లోపులి యంతటి క్రూరుఁడుగాను నుండువాఁడు. నిరుపమాన గుణరత్నాకరుని=సాటిలేని మంచిగుణములను మణులకాకరమయినవానిని. నిరాలంబ=ఆధారములేనిది ప్రకరణము-అచ్చుతప్పు. ప్రకరము=గుంపు. నిర్గతికము=దిక్కులేనిది. నిరాభరణము=నగలేనిది. నిర్వ్యారము=కార్యములేనిది.

పే. 100. హేమచంద్ర అస్తమయము అయ్యెగ=హేమచంద్రుఁడను చంద్రుఁడు క్రుంకెను, అనఁగా, హేమచంద్రుఁడు మృతినొందెను. విబుధులకు=పండితులకు. (రాజపరమైనపుడు,) లేక, దేవతలకు (చంద్రపరమైనపుడు.) విబుధుల........టకి-చంద్రునిలో నమృతముండును. అది దేవతల కాహారము. చంద్రుఁడు లేనియెడల దేవతల కాహారము దొరకుట కష్టము, లేక, మందిరాజాలవద్దఁ బండితులు పెక్కుఱంద

రు. ఈ హేమచంద్రునివంటి మంచివాఁడు మరణించుటచే వారికి వన్నెమగాఁడగుట దుర్లభము. చిత్రభానుఁడు=హేమచంద్రుని తమ్ముఁడు, లేక, ఆశ్చర్యకరమయిన సూర్యుఁడు. కరములచేత=చేతులచేత, లేక, కిరణములచేత. మంగళము=వేఁపుడుచట్టి. పాపిచిరాయువు=పాపముగలవాఁడు చిరకాలము బ్రతుకును. పయోముఖ విషకుంభము=పైన పాలు లోన విషముగల కడవ, అనఁగా, పైకి మంచిమాటలాడుచు లోన గొంతులు గోయువాఁడు. ప్రేరితుఁడై=పురికొల్పఁబడినవాఁడై విశ్వసనీయుండు=నమ్మఁదగినవాఁడు. అనఘుని=పాపము లేనివాని. పథ్యంబులు=హితవులు. మధ్యమలోకము=భూలోకము. అంధకార బంధురము=చీఁకటిచేత దట్టమయినది. నిశాచరులు=రాక్షసులు-వ్యు. రాత్రులయందుఁ దిరుగువారు. మదగజంబులు=గర్వించిన యేనుఁగులు. రాజసింహంబు=రాజులయెడ సింగము, లేక, రాజశ్రేష్ఠుఁడు. క్రూరసత్త్వవృద్ధి=క్రూరసత్త్వ స్వభావములయొక్క పెంపు, లేక, క్రూరజంతువుల యభివృద్ధి. రాజహంసము=రాజులలో శ్రేష్ఠుఁడా, లేక, రాజయెడు అంచా. జనమానసంబు=జనుల మనస్సులు, లేక, జనమనెడు మానససరస్సు. శీతాంశుఁడు=చంద్రుఁడు-వ్యు. చల్లని కిరణములు గలవాఁడు. దైవోపహతులు=దేవునిచేత నాశము నొందింపఁబడినవారు.

వే. 101. కుశలి=క్షేమముగలవాఁడు. రాజకళేబర సంరక్షణము=రాజుయొక్క దేహమును గాపాడుట. మనోగతమైన=మనస్సులోనున్న.

వే. 102. దిగ్గ=దిగి. నిరీక్షించి=చూచి. అనుజుని కరస్పర్శము=తమ్ముని చేతితాఁకుడు. అనుజుఁడు-వ్యు. తరువాతఁ బుట్టినవాఁడు. ప్రముఖులు=మొదలగువారు. సింహకిశోరములు=సింగపుఁ బిల్లలు.

## ఇరువది యేడవ ప్రకరణము.

వే. 103. ఊర్పులు=శ్వాసములు. కక్ష్యాంతరములు=లోగిళ్ళ లోపలిభాగములు. తరంగములు=అలలు. కుటుంబ ఉజ్జీవకములు అగు=కుటుంబమును బ్రతికించునవి యగు. సందిగ్ధము=సందేహము. అరఁటికంబము=అరఁటిబోదె. కన్నుల కొలఁకులు-అచ్చుతప్పు. కొలంకులు-అని యుండవలెను. కొలంకులు-ఏ. వ. కొలికి. తొరఁగి=స్రవించి. (తొఱఁగి=విడిచి) మస్తకమునఁ=తలమీఁద.

పే. 104, 105. ఉబుకుట=పొంగుట. ఆక్రందనము=ఏడ్పు. సంతతధార=ఎడతెగనిధార. లకుముకి=ఆకాశమునుండి చిక్కులాప్పుడు పొంచువేసి నీటిలోపల నుండు చేపను బట్టుకొనిపోయి తినెడు ఒకజాతిపక్షి. ప్రాపు=ఆధారము. కొంపోవుదే-వ్యు. కొంపోదువు+ఏ-మధ్యమ పురుషమున వు వి లు వైకల్పికంబుగ లోపించును గనుక 'కొంపోదు' అనియయ్యె. ఉకారమునకు అచ్చు పరమగునపుడు సంధి నిత్యముగనుక యీరూపమువచ్చెను. నిరుడు=క్రిందటి సంవత్సరము. సప్తాంగములు-స్వామి, అమాత్యుడు, సుహృత్తు, కోశము, రాష్ట్రము, దుర్గము, బలము. గీచినగీటు దాటకుండుట-ఆజ్ఞాపించిన యాజ్ఞ మీరకుండుట. చైతన్యము=కదలిక. చెంగటిల్లి=ఎడబాటునలనవ్యథనుబొంది. చుమ్మలుచుట్టు=వేదనపడు.

పే. 106. అపగతధైర్యులు=పోయినగుండె నిబ్బరముగలవారు. అరవిందవాసిని=తామరలో నివసించునది-మంచికవుల వాక్కులందు, రాజుల మూపులందు, పతివ్రతల మోములందు, గోవులందు, తామరలందును లక్ష్మి నివాసము చేయుచుండునట్లు పెద్దలు చెప్పుదురు. దంపతులు-వ్యు. జాయ+పతులు. భర్తృసన్నిధిక=మగనిదగ్గఱనున్న. కూర్మి=ప్రేమ. జగదేకవీరుడు=ప్రపంచమందొక్కడైన శౌర్యముగలవాడు. ప్రసన్నవదనుడు=సంతుష్టిగల మొగముగలవానిని.

పే. 107. అనన్యశరణ్య=ఇతరులను శరణుజొచ్చనిది. దాపురించె=ప్రాప్తించె. శుద్ధస్ఫటికము=నిర్మలమయిన పటికపురాయి. కుశాగ్రబుద్ధి=గడ్డిపరక కొనవంటి తెలివి, అనగా, సూక్ష్మమయినబుద్ధి. ధర్మసూక్ష్మవేదిత్వము=వేదోక్తవిధుల గుట్టులనెఱిగియుండుట. రేఖ=అరచేతులందు, పాదములందుండు సన్నగీఱ. విలాసములు=శృంగారచేష్టలు. మానినీమన్మథ అవతారము=స్త్రీలకు మదనుని తిరిగిపుట్టుక. విద్వజ్జనవిబుధమణి=పండితులకు సమస్తకోరికలనిచ్చెడు చింతామణివంటివాడు. విబుధమణి=దేవతలమణి, అనగా, చింతామణి. రాజన్యతిలకము=రాజులలో శ్రేష్ఠుడు. తిలక-నానా. బొట్టు, ఒకచెట్టు. కల్యాణమూర్తి=మంగళమయిన యాకారముగలవాడు. అంగలార్చు=దుఃఖించు. నవమన్మథుడు=క్రొత్తమన్మథుడు.

పే. 108, 109. దుర్ణయము=అన్యాయము. అర్థోక్తిగ=సగము మాటగ. పలవించుచున్=పలుమారు చెప్పుచు. పెన్నిధులు=పెద్దనిధులు. మనోజ్ఞత=అందము. అంతికంబున=దగ్గఱ. రక్తసిక్తము=నెత్తుటిచే దడిసినది. ధూళిధూసరితము=దుమ్ముచే బూసినదన్నట్లుగా జేయబడినది. రసికాగ్రగణ్య=రసము నెఱిగినవారిలో

మొనటి నెన్నఁదగినవాఁడా. రాజవంశజలధిచంద్రమా=రాజకులమను సముద్రమునకుఁ చంద్రుఁడా. తొలిమొలిపట్టి=మొదటఁబుట్టిన కొడుకు. తూర్యధ్వనులు=వాద్యపు మ్రోఁతలు. వైతాళికులు=స్తుతిపాఠకులు. ముద్దుజరాసంధుని .......చేత్ర-మగధ దేశపు రాజైన బృహద్రథునికిఁ బిడ్డలులేరు. అతఁడు చండకౌశికుఁడను ముని నాశ్రయించి యొక మామిడిపండును సంపాదించెను ఆపండును రాజు భార్యకు ఋతుకాలమున నిమ్మని ముని చెప్పెను. రాజట్లిచ్చెను. కాని రాణి తానుసగముతిని తక్కినది తన సవతికిచ్చెను. ఇరువురును గర్భముఁదాల్చి సగముదేహములను గనిరి. వానియుపయోగములేదని వానిఁ గోఁటకందకములోఁ బారవైచిరి. అక్కడ జరయను నొకరాక్షసి యాహారమునకై వానిని సంధించి తినఁబోయెను. అల్లపిల్లవాఁడేడ్చుట కారంభించెను. జరయా పిల్లవానిని రాజునకర్పించెను. జరచే సంధింపఁబడినవాఁడు కాన జరాసంధుఁడని పేరుపెట్టిరి. వేల్పులారా=దేవతలారా. నేలవేల్పులారా=బ్రాహ్మణులారా. వేదవేదాంగదుఁడు=వేదములను వేదాంగములను నెఱిఁగినవాఁడు. వేదాంగములు-శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, జ్యోతిషము, నిరుక్తము, కల్పము. నిరతుఁడు=మిక్కిలి యాసక్తిగలవాఁడు. పరావతారుఁడు=మఱియొక పుట్టుకఁగలవాఁడు. రక్షణీయుఁడు=కాపాడఁదగినవాఁడు. కావరాదే=రక్షించరాదా.

పే. 110. సంస్కారము=శవమును గాల్చుట. దాదాఁపు వ్యు. దాఁపు+దాఁపు. అంబాళము=ఏనుఁగుమీఁది పీఠము-ఇది దేశ్యపదము. ప్రవర్ధితము=మిక్కిలి వృద్ధిపొందింపఁబడినది సపర్య=పూజ. ఛాయ=నీడ-సూర్యుని భార్యయుంగురు చితి=పీనుఁగును గాల్చుటకుఁ బేర్చినకట్టెలు లోనగువానిపోగు; సాద. విమానము=అంతరిక్షమున దేవతలెక్కి సంచరించెడు రథము-నానా. సుళ్లము. సంధానకర్త=సమకూర్చువాఁడు. సహగమనము=(మరణమందు) భార్య భర్తతోఁగూడఁ బోవుట. దీనినే సాగుమానమని జనులందురు. చరిత్రలో అల్లాయుద్దీను కాలములోను అక్బరు కాలములోను రాజపుత్రస్త్రీలనేకులు జోహారుల్పి భర్తలతో స్వర్గమునకుఁబోయిరి. తల్పము=పాన్పు. పోవుదే-వ్యు. పోవుదువు+ఏ. సర్వేశ్వరా-వ్యు. సర్వ+ఈశ్వరా.

## ఆరువది తొమ్మిదవ ప్రకరణము.

పే. 111. పెట్టించుటొప్పదే-వ్యు. పెట్టించుట + ఒప్పదు + ఏ-అకారమునకు సంధి బహుళము. ఉకారమునకు సంధి నిత్యము అనుసూత్రముచే నట్టి రూపము వచ్చును. విలాపము=ఏడ్పు. పొంత=వంక. దయనీయము=కరుణ చూపఁదగినది. ఉత్తరక్రియలు=చచ్చినవారికిఁ జేసెడి అపరకర్మలు. జ్యేష్ఠ=పెద్దవారు. కనిష్ఠ. ఉపనీతుండై=వడుగైనవాఁడై. సంక్రమించినది=ప్రవేశించినది. యుక్తియుక్తములు=ఉపాయముతోఁ గూడినవి. శోకగద్గదుఁడై=దుఃఖముచే వణఁకుచున్న కంఠముగలవాఁడై.

పే. 112. కన్నుఁబ్రామి=కన్నుఁగప్పి, అనఁగా, మోసముచేసి. వికచఅరవిందముల మిసిమి=విడిచిన తామరల క్రొత్తకాంతి. హృదయరంజకమై=మనస్సునకు సంతసము గలిగించునదై. దర్వీకర=పాము=సూక్ష్మముగా తెలుపుము. ప్రాణప్రతిష్ఠ=ప్రాణముల నిలుపుట. వక్షము=ఱొమ్ము. వెడఁద=విశాలమయిన. అవ్యాతగా=అపరిమితముగా. సరసము=దగ్గఱ. తులతుచుక=శృంగారముగ మెలఁగుచు. మహాభాగుని=గొప్ప భాగ్యముగలవాని. కృతఘ్నురాలు=చేసినమేలు మఱచునది. (కృత=చేయఁబడినదానిని, ఘ్న=చంపునది.) తిలోదకంబులు=నువ్వులతో విడిచెడునీరు. నిచ్చూర్పుము=నిట్టూర్పులు విడుచుము. మిన్నకుండి=ఊరకుండి-తూష్ణీంభావముతో

పే. 113. ఉగ్గడింపు=పొగడు. శవవాహనము=పీనుఁగును మోయుట. వేవేలు-వ్యు. వేలు + వేలు. మావటీఁడు-వ్యు. మావటి + ఈఁడు=ఏనుఁగును నడపువాఁడు. బాష్పకలితలోచనులై=కన్నీరుతోఁగూడిన కన్నులుగలవారై. దురపిల్లిరి=శోకించిరి. దివాణము=రాజ కొలువుకూటము. అష్టాదశ వర్ణములవారు=పదునెనిమిది జాతులవారు-బ్రాహ్మణాది వర్ణజాతులలోని యంతర్భాగములు. నయనాభిరామమై=కన్నులకు సంతోషము గలుగఁజేయునదై. వివశులై=అవయవముల స్వాధీనత తప్పినవారై. స్వస్తి=శుభవచనములు. విధినిదూషించు=బ్రహ్మదేవుని నిందించుచు. పౌరాంగనలు=పట్టణస్త్రీలు. ఏలిక=రాజు.

పే. 114. జయదుందుభులు=గెలుపును దెల్పు భేరులు. దుందుభి-నా. భేరి, వత్సరుఁడు ఒకసంవత్సరము. పట్టపుటేనుఁగు-వ్యు. పట్టము + ఏనుఁగు. సామ్రాజ్యము=

అశోకమైయుండుట. అంతఃకరణములు=మనస్సులు. భాషింపఁగ=మాటలాడుటకు. భూనభ అంతరము=భూమికిని ఆకాశమునకు మధ్యనున్న స్థలము. విధ్యుక్తముగఁ=శాస్త్రములలోఁ జెప్పఁబడినట్లుగ. కప్పురంపుటచ్చులు=కప్పురము+అచ్చులు. దరికొల్పుట=కాల్చుట-దరికొను ధా. పేరిణాధరకము. తడవుగఁ=ఆలస్యముగ. ఆహుతి=అగ్నియందు వేల్చుట. భస్మఅవశేషము=బూడిద మిగులుట. నగర అభిముఖులు=పురివయిపు మొగములఁ బెట్టినవారు. గాసిపడు=శ్రమపడు. కొండొకసేపు=కొంచెము కాలము. ప్రతిష్ఠించి=నిలిపి. ద్వాదశరాత్రంబులు=పండ్రెండు రాత్రులు. పైతృక=పితృదేవతల సంబంధమయిన. వియుక్తుఁడై=విడువఁబడినవాఁడై.

## ఇరువది తొమ్మిదవ ప్రకరణము.



శ్లో. 115. కారుచిచ్చు=అడవిలోనియగ్ని. గుణగ్రహణ పారీణులు=మంచితనమును దెలిసికొనుటయందు దక్షులు. (పారీణులు=ఒడ్డును ముట్టినవారు) వెన్నెల-త్స్య. వెల్ల+నెల. దోయిళ్ళు-రూ. దోసిళ్ళు-ఏ. వ. దోయిలి, దోసిలి. కలిమి-కలుగు ధా. కృదంతము. తొలుదొల్త-వ్యు. తొల్త+తొల్త. కఠోరవార్త=కఠినపు పలుకూనము. అతిశయోక్తి-ఇదియొక యలంకారము. ఒకదానినిఁ గూర్చి యతిశయముగాఁ జెప్పుట. యాదార్థ్యము=నిజము. బత్తెములు=భోజనములకయ్యెడు ద్రవ్యములు. దశరాత్రంబులు=పదిరాత్రులు. ఓపినకొలఁది=శక్తినిబట్టి. కరణి=వలె. నవవైధవ్య దుఃఖభారము చేఁ=క్రొత్తవిధవతనముయొక్క బరువుచేత. క్రుంగి=క్రిందికి వడిఁగి. పతిచరణ అరవిందములె=భర్తయొక్క పాదములనెడు పద్మములే.

శ్లో. 116. విసుంబు-తత్స. విసంబు. ఆరాధించి=పూజించి. సగౌరవంబుగఁ=మర్యాదతో. ఉచితఅసనము=తగినపీట. వేగులవాండ్రు=రహస్యముగా సమాచారములు గొనితెచ్చువారు. అక్కసము=కోపము. దనుజుఁడు-రాక్షసుఁడు-దనువలనఁ బుట్టినవాఁడు. అనుజుఁడు=తమ్ముఁడు-వ్యు. అనుసరించి పుట్టినవాఁడు. విస్మితులై=ఆశ్చర్యముగలవారై. (స్మితులు=గర్వముగలవారు.)

శ్లో. 117. జగద్రంగము=ప్రపంచమనెడు నాట్యస్థలము. నిష్క్రమించినాఁడు=వెళ్ళిపోయినాఁడు. (ఇది నాటకపరిభాషలోనిమాట.) అంకము=నాటకములోని భాగము.

వా. వా. సమీపము, భూషణము. సహనర్తకుఁడను=కూడ నాట్యమాడువాఁడను. సహకారుఁడను=స్నేహితుఁడను-వ్యు. కూడఁ బనిచేయువాఁడను. సహకారము-వా. వా. తియ్యమామిడిచెట్టు. సహపాఠుఁడను=కూడఁ జదువుకొనువాఁడను. పదునాలుగు విద్యలు-నాలుగు వేదములు, ఆఱు వేదాంగములు, మీమాంస, న్యాయశాస్త్రము, పురాణములు, ధర్మశాస్త్రము. మేర=హద్దు. ఏకపత్నీవ్రతనిష్ఠుఁడు=ఒక్క భార్యయుండే నియమముగలవాఁడు. పరశురాముఁడు-ఇతఁడు జమదగ్నికొడుకు. విష్ణుని దశావతారములలో నొకయవతారము. ఇతఁడు ఘోరతపముచేసి శివుని మెప్పించి యతనికి శిష్యుఁడయ్యెను. విలువిద్ద శివునివద్దనే నేర్చి క్రౌంచపర్వతమును భేదించుట మున్నగు నద్భుతక్రియ లొనర్చెను. ద్రోణాచార్యుఁడు-ఇతఁడు భరద్వాజుని కొడుకు. అశ్వత్థామతండ్రి. కౌరవులకుఁ బాండవులకు విలువిద్ద నేర్పినవాఁడు. భారతయుద్ధములో ఘోరముగఁ బోరి ద్రౌపది సోదరుఁడయిన ధృష్టద్యుమ్నునిచేఁ జంపఁబడెను. ఇతని ప్రియశిష్యుఁడగు నర్జునుఁడు భారతయుద్ధమున జయముఁ గాంచునంతటి ధనుర్విద్య గలవాఁడుగదా. దానిఁబట్టి యితని విలువిద్ద యెట్టిదో యూహింపవచ్చును. కల్పించి=కలుగఁజేసి. కబళింతువు=మ్రింగుదువు. అక్కసెల్లెండ్రు-వ్యు. అక్క+చెల్లెలు-ద్వంద్వంబున పరుషములకు గ, స, డ, ద, వ లగు. పెంపుబొందఁగ=అభివృద్ధినొందఁగా. సమాశ్వాసించి=చక్కగా నోదార్చి. ప్రకృతి=స్వభావము. కుసుమకోమలి=పువ్వువలె మృదువైనది.

పే. 118 ప్రతీక్షించుచుఁ=ఎదురుచూచుచు. అనాథలై=దిక్కులేనివారై. ఆత్రము=ఆతురత, తొందరపాటు. చిత్తగింపఁగ=యోచింపఁగా. హరిచరణధ్యానము=విష్ణుని పాదములను ధ్యానించుట. కురుక్షేత్రము-కురురాజు దీనిని దున్నుటచేత దీనికీ పేరువచ్చెను. ఇచ్చటనే భారతయుద్ధము జరిగినది. ఈస్థలమందే పృథ్విరాజు తన దేశ స్వాతంత్ర్యమును మహమ్మదీయులకుఁ గోల్పోయెను. దీనినే స్థానేశ్వరమందురు.

పే. 119. లేఖ=జాబు. తద్దయుఁ=మిక్కిలి. పురాకృతకర్మఫలము=పూర్వము చేయఁబడినపనికి ఫలితము. అభ్యంతరమందిరము=మధ్యనున్న యిల్లు. కర్ణకఠోరము=చెవులకుఁ గఠినము. ఖిన్నుఁడై=దుఃఖితుఁడై. కడుఁగందిన=మిక్కిలి వాడిన-వ్యు. కందిన+కందిన. (కడుఁగందు-వ్యు. కడు+కందు=రేఁగిపోవు, తేఁ, నలుపు.) దోసెడు-వ్యు. దోసిలి+ఎడు. చన్నీళ్లు-వ్యు. చల్ల+నీళ్లు. ద్విగుణము=రెట్టింపు.

పే, 120. పంచప్రాణములు-ప్రాణము, అపానము, సమానము, ఉదానము, వ్యానము. ఇయ్యకొను=సమ్మతించు. రఘురాముఁడు=రఘువులలోఁ బుట్టినరాముఁడు

రాముని కైక నంగలుగలవు-వాలినిఁ జెట్టుచాటుననుండి చంపుట. మహాపతివ్రతయైన సీ తను దనుగానము చేత నగ్నిప్రవేశము చేయుమనుట. చాకలివాని మాటవిని భా ర్యను నడవికిఁ బంపుట మొ॥ నవి వంకలని చెప్పవచ్చును. గాని యవి మైరియు సహేతుక ములని చెప్పుటకు నాధారములున్నవి. హరిశ్చంద్రుఁడు సత్యము నిలిపికొన్నవారిలో న గ్రేసరుఁడు ఇతనికి నొక్కలోటులేదని చెప్పవచ్చును. గంధార్వేపణ పరులు తప్పులెం చిన యితని కీర్తినాయిన వినయము బ్రాహ్మణభక్తి మొ॥ వగునగలవని చెప్పవచ్చును. కానియ యుక్తికి నిలువదు. ధనుర్ రాజుకైనఁ దప్పులుగలవు-ద్రోణాచార్యులు మిక్కిలి ప్రతా పముతో భారతయుద్ధమునకుఁ బోవుచుండ వానివిఁ జంపుటకుఁ గృష్ణాదుల ప్రోద్బల ముచే ధనుర్ రాజసత్యము పలికెను. ఇట్టికొట్టియే యితని త దయామయత్వం బు=కరుణతో నిండియుండుట. కారుమబ్బులు=నల్లని మేఘములు. అయాచితము గ=కోరఁబడకుండ. జలదానము=నీటినిచ్చుట. దానము-వాన. ఈవి ఏనుఁగునాయి క్క వెక్కమీఁది మదజలము. లోకైకపూజ్యాని=ప్రపంచమందు ముఖ్యముగా పూజిం పఁదగువాని. శాశ్వత నర కూపము=స్థిరమయిన నరక మనెడు నూయి. రవరవలు=స్వ ర్గాలు. ములినములు=మురికియైన. సానలై=నగ్నులై. పడంతులు=స్త్రీలను.

## ముప్పదియవ ప్రకరణము.



పే. 121. అవలనాఁడు=మరునాఁడు. జామాత=అల్లుఁడు. విడిసి=బసచేసి. గ త్తురూ. గుఱుతు=ఆనవాలు. సోపానములు=మెట్లు. మనోదాహము=మనస్సునకు కల్గుకాల్పు. ఉత్తరీయపుటంచు-ఉ. ఉత్తరీయము+అంచు. పట్టు=వాసస్థానము. ఇడుమాను=ఇచ్చినవాఁడు. పక్కి=పక్క-డయ్యెను. స్వార్థకము. నలిగి=బీడ-వల గునా. కృదంతము. శల్యమై=ఎముక (మాత్రమే) గలవాఁడై. బాష్పోద్గమము= కన్నీళ్ళు ఉబుక పుట్టుట. ఆలింగనము=కౌఁగిలింత.

పే. 122. అడలఁబోఁగన్=భయపడుటకు మొదలుపెట్టిన. పరామృశ్యంతర్= చక్కగా విచారింపఁగా. విప్రపుంగవుఁడు=బ్రాహ్మణశ్రేష్ఠుఁడు-సింహ, శార్దూల, నాగ, పుంగవ, వృషభ, కుంజర మొ॥ శ్రేష్ఠవాచకములు. సర్వస్వము=ధనమంత యు. దుఃఖసాగరము=విచారమనెడి సముద్రము. సాంగత్యము=స్నేహము. భాష్ప ము=ఎలుఁగెత్తి ఏడ్చినది. ఏడ్కొని=పెంపుపుచ్చుకుని వెళ్ళి. హిమవంతుని యల్లుఁడు=శివుఁడు-

శత్రుంతు హిమవంతుని కూఁతురయిన పార్వతిని పెండ్లియాడెను. ఎట్టకేమిట-వ్యు. ఎదుట+ఎదుట. అరిది=కష్టము. పెనరు ఒకింతయును=పేర్మి గొంతయైనను.

పే. 123. అతిమాత్యం=సన్నఁదాను జంపికొనుట. తెగువ=సాహసము. పతిచిక్కు ము=ధరలేని విద్యను. అలమట=చింత. అభీష్టము=కోరిక. అనుగుణముగా=తగినట్లుగా. నాద్యులలో=స్నేహితులను. మెరయులవంటి=గుండాక్రేవంటి. మా న్నారు-వ్యు. మూఁడు+మూఁడు.

## ముప్పది యొకటవ ప్రకరణము.

పే. 124. గ్రీష్మకాలము=జ్యేష్ఠ ఆషాఢ మాసములు. గ్రీష్మము=వేడిమి. నిరాలంబుఁడై=ఆశ్రయము లేనివాఁడై. తెమల్చికొని=తుడుచుకొని అభ్రులై=ఇష్టులై. రక్తచందనములు=ఎఱ్ఱని గంధములు. విధివిధానముగ=శాస్త్రములందుఁ జెప్పఁబడినరీతిగ. గద్యము=వచనము. మనోరథసిద్ధి=కోరిక నెఱవేఱుట. దుర్నిరీక్ష్యమై=చూడరానిదై. పేచి=భయపడి. చండకిరణుఁడు=తీక్ష్ణమయిన చటములుగలవాఁడు. తల్లడిల్లుట=కలఁతపడుట. అర్ఘ్యప్రదానము=చేతులతోనై నీరువిడుచుట. గణ్యము లే ము-అనిగాయత్రి, ఛందము మొదలైనవి. సూర్యుని కిరణములకు సప్తాశ్వులని పేరు. తొడలులేనివాఁడు ఇతఁడు అనూరుఁడు. కశ్యపునకు వినతయందుఁ బుట్టినవాఁడు. వినత గర్భవతియై తన సవతియైన కద్రువకుఁ దనకంటెముందు పుత్రులుగలిగినను వినతయోర్వలేక త్వరపడి గర్భము చీల్చికొనెను. అప్పుడతని సంపూర్ణముగాక తొడలు మొదలు క్రిందిభాగము లేనివాఁడైన యనూరుఁడుపుట్టెను. ఇతఁడు తన్ను వికలాంగునిఁ జేసినందులకుఁ దల్లినిశపించి సూర్యుని సారథి యగుటకుఁ బోయెను. ఇతని నామాంతరము అరుణుఁడు. ఇతనికొడుకులే రామాయణగాథయందువచ్చిన సంపాతిజటాయువులు. అపారము=హద్దులేనిది. ఉపకరణములు=సాధనములు.

పే. 125. స్వీకరించి=పుచ్చుకొని. వేదన=బాధ. దీర్ఘరోగాలు=పాదశుణ లక్షణములు-ఇది రాజపురుషలక్షణము. ఫాలము=నొసలు. కొలువరులు=సేవకులు. సు స్వాగతము-వ్యు. సు+ఆగతము=శుభమయినరాక (Welcome.) సుస్వాగత వచనము=వచ్చినవారికి సంతోషము గలుగఁజేయునది.

ప. 126. నిరశ్శ్రీ=దక్కఁబలది. పరియాణము-గూ. పర్యాణము=మార్గము. దక్షిణదిశి=సేవతోడి. పాలంపోవమి=నిర్ణయము కాకపోవుటచేత-పాలంపోవుభావ. వ్యర్థకము. కృతనిశ్చయుఁడు=చేయఁబడిన నిర్ణయము గలవాఁడు.

ప. 127. చర్చింపఁగా=విచారణ చేయఁగా పరమగోప్యము=మిక్కిలి దాఁచఁదగినది. చర్చలు=విచారములు. పొక్కు=దుఃఖించు. హెచ్చరిక=అవధానము. గుణగుణవికాసములను=మంగమయొక్కయు మంత్రియొక్కయు తెలివితేటలను. దౌష్ట్యము=దుష్టత్వము, చెడ్డతనము. పొగిలి పొగిలి=మిక్కిలి పరితపించి-ఇది యనుకరణము. సోదరవియోగము=తోడఁబుట్టినవానినుండి యెడఁబాటు. కుందు=దుఃఖించు.

ప. 128. దుందగములు=కీడులు. (కొండిగము=దుర్మార్గము.) తేకు=తేఁపవెట్టి స్వర్గపురప్రవేశము చేయించుట=చంపుట. పరిత్యజించవలయును=విడిచిపెట్టవలెను. అనుకఁగా=అడుగఁగా=అంటించఁగా. అసంభవము=తటస్థించనిది. మొగమాట-రూ. మొగమాట=సంకోచకము. నిరాకరింపుఁడు=తిరస్కరింపుఁడు. [illegible]. అంతఃపురము.

ముప్పది రెండవ ప్రకరణము.



ప. 129. శవశద=పాత్రికాలము-రూ. శపాడి. పాదుక్రాంతపడయపర్యతము. ప్రసన్నుఁడై=సంతుష్టుఁడై. పెత్తులు-రూ. పెత్రిగులు. భాగ్యవంతుఁడు=కర్మమును గనఁబలమునది. అనుకూలురు-రు. ప్రతికూలురు. కడుఁగూర్మిఁ=మిక్కిలి ప్రేమఁజూపును. కష్టసాధ్యము=కష్టముచేత సాధింపఁదగినది. సంభ్రమము=తొట్రుపాటు. మల్లడిఁగొన=పెనఁగొనఁగా. కుతూహలము=వేడుక. ఉబలాటము=మిక్కిలి యభిలాష.

ప. 130. సాష్టాంగదండ ప్రణామము=ఎనిమిది యంగములతోఁ గూడిన నమస్కారము. దీర్ఘాయురస్తు=నిడుదైన ఆయువు కలుగుఁగాక. కళ్యాణమస్తు=శుభము కలుగుఁగాక. సువర్ణపాత్రము=బంగారు చెంబు. పళ్ళెరము=పళ్ళెము. ధన్యోస్మి=నేను కృతకృత్యుఁడనైతిని. రాఘవులకు=రఘుకులమువారికి. వసిష్ఠుఁడు-సప్తఋషులలో నొకఁడు. రఘుకులమునకుఁ బురోహితుఁడు. ధౌమ్యుఁడు=పాండవుల పురోహితుఁడు.

తేటి=తెప్పిరిల్లి. మహాత్మ్యము=మహిమ=ప్రభావము. స్వనగరము=స్వంత పట్టణము. పుత్తెంచిరి=పంపిరి.

పే 181 వర్ణనాతీతమయిన=పొగడ్తకు మించిన. ఉల్లాసము=సంతోషము. తోపకుండ=కనఁబడకుండ. తదేకాసక్తుఁడై=దానియందే ముఖ్యముగా నాసక్తిగలవాఁడై. చిత్తస్థిమితము=మనస్సుయొక్క నిలకడ. గ్రహచారము=గ్రహములయొక్క నడక. గర్హ్యం=నావృత్తి నానా-దబ్బ.

పే 182 చిరకాల వియోగతాపము=చాలకాలముండి రాదఁబాయుటవలని కష్ట. వన నిమిత్తము-నానా. కారణము. కపటము. హంతకులు=చంపువారు. హృదయపేటిక=మనస్సనెడుపెట్టె. ప్రవాదము=వట్టి నాడుక. కులస్త్రీ నిర్మూలనము=వంశమునెడు చెట్టును వేళ్ళతోఁ బెకలించుట. ప్రత్యక్షలోకబాహ్యము=స్పష్టముగనున్న శత్రువు. లోకవ్యవహార విదుఁడు=లోకములోని వాడుక తెలిసినవాఁడు. తోషిదొంగలు=కట్టి దొంగతనముఁ జేయువారు. కర్ణ-ధాత్రీపాలుల నామమునకుఁ జివరఁ జేర్పఁబడు సంజ్ఞ. వర్మ-క్షత్రియ నామమునకు గుఱుతు.

పే. 184. అధికారగర్వము=గొప్పయుద్యోగియై యుండుటవలని గరువము. విఱ్ఱవీఁగు-ధా. వీఁగు+వీఁగు=మిక్కిలి విఱ్ఱ.

## ముప్పది మూఁడవ ప్రకరణము.



పే. 185, 186. సంభావించుట=సన్మానించుట. సందేశము=వార్త. సందిగ్ధమనస్కుఁడై=సందేహముగల మనస్సుగలదియై. కోపాగ్ని=కోపమనెడు నిప్పు. అనుజ్ఞాతుఁడై=అజ్ఞను బొందినవాఁడై. పాద్యాదికము=పంచకళలయందు హైనత్తు. స్ఫటికలింగపూజ=మున్నతోఁ జేయఁబడిన లింగమును బూజించుట. అధిష్టించి=ఎక్కి. రానోపు=రావచ్చును. మనోమాలిన్యము=మనస్సులోని కల్మషము. సింహద్వారము=తలవాకిలి. రథావతరణంబు=అరదము దిగుట. అవంత అభ్యుదయములు=మిత్తిలేని మేలుకలుగుట, లేక భూమియందు మేలుకాల్పు-మొదటి యర్థమందు కర్మధారయ సమాసము. రెండవయర్థమందు ద్వంద్వసమాసము. అగము=రాళ్ళ. ధఅరంధము=మంగళముతోడి ప్రయుక్తము. (తృతీయా తత్పురుష సమాసము) తే

క, శుశ్రూషాగమును జంప్రవది (ద్వితీయా తత్పురుష.) ఇరుకైనంచుల=ఇంకుప్రక్కలు. పూర్వస్మృతి=వెనుకటిజ్ఞప్తి. ఉవ్విళులూరు=త్వరపడు. మొగసాల=తలవాకిటి చావడి. లాయములు=గుఱ్ఱపుసాలలు. కొట్టములు=చావళ్ళు-శస్త్ర. కోష్ఠములు చిక్కుటలు=చెక్కుళ్ళు.

పే. 137 దుఃఖఅనలంబున=దుఃఖము అను వహ్నియందు. (అనలము=అగ్ని, అనిలము=గాలి.) బల్లి=బొల్లి=అసత్యము. బొల్లి-అచ్చుతప్పు. ప్రకాశముగా=పైకి వినఁబడునట్లుగా. వ్యాపించిన .. .....నగచుట-పగిలిన గుండెను దిరిగి కూర్పలేము- అట్లే వచ్చినవానిఁ దిరిగి తేలేము. వార్ధి=సముద్రము-వ్యు. నీటికి స్థానమయినది. వేదవేత్తలు=వేదముల నెఱిఁగినవారు, అనఁగా, పండితులు. సామంతులు=చిన్నక్రింది రాజులు. పరివేష్టించి=చుట్టుకొని. పేరోలగము=పెద్దసభ. శారదాదేవి=సరస్వతి. చతుష్షష్టి విద్యాగర్భములు=అరువదినాలుగు విద్యలనెడు మణులు. కాలిక్షేత్రము=[illegible] మండి. కాళి-అచ్చుతప్పు.

పే. 138 ఒపాదముగ గతజల సేతుబంధనము=దుఃఖించుట వృధ. గతజలసేతుబంధనము-వ్యు. పోయిననీటికి (నీరు తేలిపోదానికి) నీటికట్ట కట్టుట (ఆనకట్టు కట్టుట) కానుపించెను=చూపెను. పూరిత=నిండింపఁబడిన. వలవల=దుఃఖించఁగా-వలవల మధ్యా. తమున్నాఁ [illegible]. సమాశ్వాస వచనములు=ఓదార్పుమాటలు. లలాటము=నుదురు. ప్రమాదవశమునన్=ఏమఱుపాటువలనై. అచిరకాలము=కొలఁదికాలము.

పే 139, 140. నీలోత్పలములు=నల్లకలువలు. పూర్వజన్మకృతము=వెనుకటి పుట్టుకయందుఁ జేసికొనినది. పరమపవిత్ర చరిత్ర=మిక్కిలి శుద్ధమయిన నడవడికలదానా. నాపడిన=నిందఁబొందిన. కన్నీళ్ళు-వ్యు. కన్ను+నీళ్ళు.

## ముప్పది నాలుగవ ప్రకరణము.



తూచకప్పకుండ=ఒక్కపొల్లుమాటయైన విడువకుండ. తూచ-ఇది సంస్కృతభాషయందలి సముచ్చయములు (conjunctions) సోకటాది-వ్యు. సోకుట+అది=తగిలినది మొదలు. పూర్వోత్తర సందర్భములు=ముందు వెనుక సంబంధములు. దుష్టసంకల్పనము=చెడ్డయుద్దేశము. కుటిలుఁడు=వంకరబుద్ధిగలవాఁడు.

శ్లో. 141. ప్రతిక్రియ=మారుపని. మగనిఁజంపి మొగపాలకుఁబోయి మొల్లలెత్తుటు-ఒక దుష్టకార్యముఁ జేసి దానిఁగప్పిపుచ్చుటకుఁగల్ల యొద్దులేర్చుట భవిష్యత్ పరిక్రమము=ముందుచేసెడి నడత. ఉపోద్ఘాతము=పీఠిక, ఉదాహరణము (Prefнce) స్వకపోలకల్పితము=తనచేతఁ గల్పన చేయఁబడినది. అనఁగా, స్వంతముగాఁ గల్పించినది. నిందానాటకము=నిందయును ప్రదర్శము. ప్రస్తావన=సూత్రధారుఁడు నటీసఁగూర్చిగాని మారిషునిఁగూర్చిగాని విదూషకునిఁగూర్చిగాని ప్రస్తుతకార్యమున కుపయోగము కలదియగు చిత్రపుమాటలాడుట. మత్తు=అపద-వాడా. ముసలితనము. చర్వితచర్వణము=నమలఁబడినది నములుట=చెప్పఁబడినదానిఁ దిరిగి చెప్పుట. ప్రకట శత్రుఁడై=ప్రసిద్ధుడైన విరోధుఁడై.

శ్లో. 143. కార్యసరణి=పనియొక్క వరుస. కత్తియంచుమీఁది నడక=మిక్కిలి కష్టమయినపని-(సం) అసిధారావ్రతచర్య. కళవళము=కలఁత, పరిణమించు=మారు. విలాసవంతము=సంతోషముగలది. వ్యాఖ్యానము=అర్థముయొక్క వివరము. ముఖ........వ్యాఖ్యానమై=మొగముయొక్క రీతి మాడఁగ ర్యమెట్లయినది స్పష్టముగఁ దెలియువది. బహూకరించెను=సన్మానించెను. హితాభిలాషి=ఇతవును గోరువాఁడు. శుభదినర్కములుగా=రాఁగల కాలమునందు మేలుకలదిగా. దస్సిన=టిక్కెన-డయ్యాగా. భూతార్థ విశేషము. చిక్కు మొగము=దుఃఖముతోడి ముఖము. చిక్కు-వాడా. విఙూపేద. అడుగులంటివవి=నశించినది. మూఁడేఁదలఁచిన=కలుగనున్న. వినాశకాలే విపరీతబుద్ధి=భూనాశనముగా నాశమయ్యే కాలమందు విరుద్ధమయిన బుద్ధులు పుట్టును. స్త్రీబుద్ధిః ప్రళయాంతకః=ఆఁడువానిబుద్ధి ప్రళయకాలమువలె నంతముచేయును.

సమాప్తము.



వి. యస్. ప్రెస్, కాకినాడ.

10639